# రిపబ్లిక సులు

★

రచన : కె. జి. శర్మ

ఎవరారి నువ్?....ఏమో! ఎవర్రా మీ తల్లి? ఏమో! ఎవర్రా మీతండ్రి?. .ఏమో! ఎవడో అయోమయం. ఏవూరో వాడికే తెలీదు. భారతదేశం బానిసత్వంలో దేశనాయకులు సత్యాగ్రహాలు చేసేప్పుడువాడు మైనర్ కాలంగడిచి వాడికి తెలీకుండానె వాతావరణంలో మార్పులొచ్చాయి, ఎన్నో రాజ్యాలు ఏవో అయినై- భారతదేశంలో యింపిరిలియజం అస్తమించిందనుకున్నారు డెమక్రసి అన్నారు ఐతే యిప్పుడు వాడు మేజర్ అంటె పక్కాలోఫర్ వయస్సు 20 యేళ్లు. సినిమాలో సోడా కాయల వుద్యోగము రైలో కూలి...కేఫ్ మజ్ డాలో రస్కులుచేసాడు పిక్ పాకెట్ కొట్టి చెప్పు దెబ్బలు తిన్నాడు— యిల్లాగ చరిత్రతయారుచేసి కాఫీ కప్పులు కడిగే వుద్యోగానిక్కుదిరాడు మహాత్మాగాంధి పోతే పొయ్యాడు టోపీ మహత్యం నిల్చింది. టోపీల మీద టోపీలెట్టి బొజ్జకుబొజ్జ పెంచాడు నల్ల మార్కెట్లో హోటలు మేనేజరు. మలమలమాడె నికృష్టులు రిపబ్లిక్ దినంనాటి దీపాలు...కోలాహలం...స్వతంత్రం...పెట్టిపుట్టిన వాళ్కే వచ్చిందనుకునేవాడు, వాడిలో ఓ క్రొత్తెంచి విప్లవం కలవరంగ విరుచుకు బడేది. అయితే లాభంలేదు- ఆకలవరం మాంసం ఆకారంలేని అస్థిపంజరము. పొద్దస్తమానం తాపులు తప్పకపోతె డాక్‌లో కూలి అయ్యాడు వచ్చే ఐదుపావలాలు హారతికర్పూరము .యుద్ధంవచ్చి వెళ్లిందేమో వీడిలాంటి రకంలో ఓ విప్లవం తెచ్చింది. నేర్పింది బెల్లంచా మైదాబ్రెడ్, చింపిరిజుట్టూ, చినిగిన బట్టలు, సిగ్గుఎగ్గూలేని జీవితం వాడిది, తెల తెల వారె చీకట్లో హార్బరు గేటుప్రక్క నాయరు కెంటెల్ ప్రక్క చలికాచుకుంటూ వేడి చాయ్ తో మైదాబ్రెడ్ ముక్క ముంచుకుతింటుంటె అదే వాడి కమ్మృతము .రొట్టలుకొడుతూ తెల్లవారి కాంతుల్ని చెట్లసందుల్లోంచి చూస్తో భావాలమీద భావాలు .. కలలమీద కలలు. అంతా వరి శునకవైరాగ్యం- వాడి జీవితాన్ని వాడు తల్చుకుంటె వాడికేంచింత లేను సిగ్గులేదు. కాని యీ రిపబ్లిక్ యిండియాలో యిల్లాగె చచ్చిపోయి, వచ్చె సంవత్సరం హార్బరు యింజినీరుహాల్లో కుక్కలా అయి నాపుడు దానిని కొంటెగా తట్టేది. ఎంతలోఘం యినా నిశితమైన ఆలోచనలు, కాని ఆకారంలేని వున్నతాశయాలు ..సాహిత్యంలే భావాల నియమంలేని చర్యలు

తనకే విద్యవుంటే తనజీవితానికే మెరుగు వుంటే స్పెన్సర్ కాన్ మెరా తాజ్ వాతావరణాన్ని ఒక్కసారి చూసివుంటె వాడిగుండె డైనమిట్‌తో పగిలిన రాయిలా అయ్యేది. కాని ఆదంత ఆ భగవంతుడిసృష్టి అందరు అంటున్న ఆ భగవంతుడి సృష్టి

సూటిగ ఆకాశంలోకెళ్లి మానవ జీవితాన్ని నిష్పక్షపాతంగా చూస్తే .ఆరెండే రెండు విశాల జగత్తునంత కలవరపెట్టి క్రిందుమీదు చేస్తున్న ఆరెండేరెండు 'ఉన్నా .లేని' ఎవరెస్టు ఎత్తు .అట్లాంటిక్ అడుగు.

ఏపని చేయటంలేదని అంత గొప్పదొర బక్‌స్కిన్ బూట్‌తోలాగినాలుగుతంతె వాడికో గొప్ప. అంతవాడు ఇంతమంది కూలీల్లోకొచ్చి తన్నొక్కడని యిల్లా తన్నాడని, నలుగురితో పాటు తాను యికిలించేవాడు. నగ్నంగా వాడి హృదయంలో తరుక్కుపొయ్యేది. యికిలిస్తూ బస్తాల చాటుకెళ్ళి ఏదో దుఃఖపడేవాడు. కన్నీరు లేనిదుఃఖం ఏదో అలజడి వాడిమనస్సులో రేకెత్తింది. దారి, తెన్ను నియమంలేని అశాంతి. కేవలం గాలికి పెరిగిన కండరాల్ని జబ్బల్ని చూసుకుని తన యవ్వనాన్ని వెక్కిరించుకుని ఒక్క వులిక్కిపడేవాడు. గట్టిగ గుప్పిడిపెట్టి చేతికండల్ని ముకిలించి వణికించి 'వెధవకు ఓగుద్దు సాలదూ . వాడి పాణానికి' అని అనారికంగా అనుకునేవాడు.

ఓ చల్లటివేళ నలుగురు నడిచే రోడ్లప్రక్క పచ్చటి చెట్లకింద ఓ మూగిపడుచును వరించి .. మూడుముళ్లు బిగించి ఓయింటివాడయ్యాడు. అనాగరికత అయితేఏం...అడుగుల్లో అడుగు· ప్రాణంలో ప్రాణం అనడంలో ఆనందం .వాడి లీనమయింది మూగిసుబ్బి. వాడి జీవితానికి ఆకాశంఅంత ఎత్తు ముత్యాలనుప్ప మూగ సంజ్ఞతో వాణ్ణికష్టాల్లో ఓదార్చేది. మూగిసుబ్బి ప్రణయంతో డాక్ యార్డులో రెండుతన్ని బయటికి పంపారు.

ఫాక్టరికూలికి దిగారిద్దరు. రోజులుగడిచి వాడి జీవితంలో పచ్చటి దినాలొచ్చి నట్లయినై. తెలివైన సుబ్బి వారానికో నాలుగురాళ్లు వెనకేస్తుండేది. ఆపడుచు జంటకి ఓయిల్లని వాకిలని బిడ్డ, పాప, వూహలు, కోరికలురేకెత్తే వాతావరణంలోనే సుబ్బి ఒక మగపిల్లణ్ణి కనింది. పస్తు పడుండయిన పిల్లవాణ్ణి పెంచి రెండు రెక్కలివ్వాలనే పచ్చటిభావాలు, జీవిత దృక్పథాన్నే నూతనకోణంలోకి మార్చుకున్నాడు. తీరుదిద్దిన దైనికజీవితం సుబ్బి తానూకష్టపడి కట్టిన ఆయింటిచుట్టూ కూర చెట్లు, పూలచెట్లు, పెట్టారు. సూర్యోదయం సూర్యాస్తమయం, పసిగుడ్డులోని వివిధ మార్పులు ఆనందిస్తున్నారిద్దరు. ఏవో పిచ్చికలలు

మిషన్‌లోపడి చేతివేలు విరిగిందని రిక్షావాలా అయ్యాడు. ఎత్తుపల్లాల్లో అన్నిజాతుల వార్ని గుండెలుపగల లాగిలాగి వాడిశరీరం యంత్రం అయింది. ప్రొద్దాక చెమటోర్చి రక్తబిందువుల్తో ఓ రెండు రూకలుచేసినా పెరిగె బిడ్డడిపాలకు వాళ్లద్దరి పొట్టలకు బండి అద్దెకు చాలక క్రిందా మీదయ్యేవాడు. నిర్విచారపు వాడి జీవితానికి యీ భార్యబిడ్డ పెద్ద బంధాలయినై. అబ్బ' స్వతంత్రం వచ్చింది. నాకు నాసుబ్బికేం తెచ్చింది పెద్ద పెద్ద దేశనాయకులు గొప్ప గొప్ప గవర్నర్లు... యింకా యింకా ఎంతోమంది ..విమానాల్లో . కార్లల్లో ..పూల దండల్తో వూరేగుతుంటె...స్వాతంత్ర్యం రాలేదనుకున్నాడు.

బిడ్డని ముద్దులాడి నడిరూము పాసెంజరుకు ఏదోరేకెత్తినపిచ్చిభావాల్తో ఏమరపాటుగ లాక్కెడుతుంటె ఓ పెట్టిపుట్టిన దొరబాబు కారుకుడీకొని ప్రాణాలు విడిచాడు శరీరంలోని ఆనాలుగు రక్తపుచుక్కలు నాగరికప్రపంచానికి నారుపోసినై నిర్దాక్షిణ్యంగ రాత్రిచీకట్లో కారు కదలిపోయింది.

రైలువచ్చి వెళ్ళినవాడు రాకపోతె "కూలిఏదో సాలవుండి వుంటది" అనుకుంది సుబ్బి కళ్ళకు వత్తులేసుకుని తెల్లవార్చింది ఆనోటా యీనోటా దొర్లి సుబ్బిగుండెల్లో పిడుగుపడింది మూగిమొద్దు బిడ్డని గుండెలకెత్తుకు ఏడ్చింది.

* *

వాడుచచ్చి మూన్నెల్లయినా సుబ్బికి ఆరోజే జరిగినఘోరంలా వుంటుంది మతి చలించింది. చిక్కి శల్యమయింది. యింటిచుట్టూ చెట్లు ఎండినై. తన జీవితమే ఎండిపోయింది. హృద

యం తరుక్కుపొయ్యే విషాదం అయింది దాని జీవితం. పాల్లేక ఎముకలపోగైన పసిగుడ్డు ముఖంలోకిచూసి ఏదో ఆవేదన పొందేదిసుబ్బి అనాగరికమైన అదో పవిత్రప్రేమ. వాడులేని తన జీవితం చీకట్లుకమ్మింది. వెలవెల బొయ్యే పాపడికి ఏవో వెక్కిళ్ళొస్తే. దానిగుండె పగిలేది—కారు చీకట్లోంచి ఆకాశంలోకి బిడ్డనెత్తుకు చూస్తే సుబ్బికి తన మొగుడు ప్రళయరుద్రుడిలా చుట్టూవున్న నాగరికతా ప్రపంచంపైపు చూస్తో కేకలు పెడుతున్నట్లుంది- "ఏయ్ డాక్టర్లూ, యింజనీర్లూ, వకీళ్ళు .. డిగ్రీలమీద డిగ్రీలిచ్చి. .విశ్వవిద్యాలయం మీకు నేర్పిన దేశభక్తి యిదేనా? యిదేనా మీ దేశనాయకత్వం .సకలమానవ సౌభ్రాతృత్వం .. శాంతి. .సేవ...యిదేనా మీ రక్తాన్ని ధారపోయించి, యిన్ని సమస్యల్ని రేగొట్టి మతం నేర్పింది—ఘోషించేది? యిదిగో అందుకోండి సవాల్!! ఆ మాతృదేవత ఘోషకు పూచీఎవరు? యిమిడివున్న ప్రళయకోపంతో శోకించే ఆ శోకదేవత విడిచిన ఒక్క వేడినిట్టూర్పుచాలు. యీ కల్పిత సంఘాలు, మతాలు, రాజకీయాలు. రాజకీయ వైషమ్యాలు దగ్ధమయి పొయ్యేందుకు...!!

కాలంగడిచింది. నాగరికత ఎక్కువైంది- అడుక్కుతినే సుబ్బిలాంటి నికృష్టుల్ని పట్టణ వాతావరణానికి అందానికి నాశన కారకులని? వూరి బయటకు పిచ్చాసుపత్రిలాంటి ఓ అనాథ శరణాలయానికి తోలేశారు." కుంటి గుడ్డి మూగి ముతక. దరిద్ర నారాయణులు వీళ్ళ రిపబ్లికన్నే.


# ఆనందవాణి

పోస్టుబాక్సు నెం. 1583

12, తంబుచెట్టి వీధి, మదరాసు 1

★

(ప్రచురణ : ప్రతి ఆదివారం)

| | |
|---|---|
| సాలుచందా ... | రు. 14/- |
| అర్ధసంవత్సర చందా | రు. 7-8-0 |

(తపాలు వ్యయంతో సహా)

★

★ అర్థసంవత్సరముకంటె తక్కువ కాలానికి చందా అంగీకరింపబడదు

★ 'ఆనందవాణి' చందాదారులకు దీపావళి సంచిక ఉచితం

## చందాదారులు

మాతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపేటప్పుడు వారి చందాదారు నంబరు తప్పక తెలుపవలెను. లేకుంటే జవాబు ఆలస్యమవుతుంది. మనియార్డర్లు మేనేజరు, ఆనందవాణి ఆఫీసు, 12 తంబుచెట్టివీధి, జి.టి. మద్రాసు" అనివ్రాయవలెను. వ్యక్తుల పేర పంపవద్దు.

—మేనేజరు